పొరపాటున కూడా అటువంటి పాపం చేయకూడదు. బాప్‌దాదా కేవలం ఎదురుగా కూర్చున్న పిల్లలకు చెప్పటం లేదు. నలువైపుల ఉన్న పిల్లలని సమర్థంగా తయారు చేస్తున్నారు. తెలివిగా, జాగ్రత్తగా తయారుచేస్తున్నారు. అర్థమైందా? ఇప్పటి వరకు ఈ విషయాలలో చాలా బలహీనంగా ఉన్నారు.

సదా స్వయం సైగతో అర్థం చేసుకునేవారికి, సదా తమ వికల్పం మరియు వికర్మలపై కాళీరూపాన్ని ధరించేవారికి, సదా రకరకాల మోసాల నుండి రక్షించుకునేవారికి, దు:ఖాల నుండి రక్షించుకునేవారికి, శక్తిశాలి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.

## స్నేహీ, సహయోగి, శక్తిశాలి పిల్లల యొక్క మూడు స్థితులు...... 15-4-84

అవ్యక్త బాప్‌దాదా తన స్నేహీ, సహయోగీ, శక్తిశాలి పిల్లలతో మాట్లాడుతున్నారు.

బాప్‌దాదా స్నేహీ, సహయోగి మరియు శక్తిశాలి పిల్లలను చూస్తున్నారు. స్నేహీ పిల్లలలో కూడా రకరకాలైన స్నేహం కలవారున్నారు. 1. ఇతరుల యొక్క శ్రేష్ఠ జీవితాన్ని, పరివర్తనలను చూసి దానికి ప్రభావితం అయ్యి స్నేహీగా అవ్వటం 2. ఏదో ఒక గుణం యొక్క, సుఖ,శాంతి యొక్క కొంచెం అనుభవం యొక్క మెరుపుని చూసి స్నేహీగా అయ్యేవారు 3. సాంగత్యం అంటే సంగఠన యొక్క శుద్ధ ఆత్మల యొక్క తోడుని అనుభవం చేసుకునే స్నేహీ ఆత్మలు 4. పరమాత్మ స్నేహీ ఆత్మలు అందరూ స్నేహీలే కానీ నెంబర్ ఉంది. యదార్థ స్నేహం అంటే బాబాని యథార్థరీతిలో తెలుసుకుని స్నేహీగా అవ్వటం.

అలాగే సహయోగీ ఆత్మలలో కూడా రకరకాల సహయోగులున్నారు. 1. భక్తి యొక్క సంస్కారం అనుసరించి సహయోగం అంటే మంచి విషయాలు, మంచి స్థానం, మంచి జీవితం అని మంచి స్థానంలో మంచి చేస్తే మంచి ఫలితం వస్తుంది అనే ఆకర్షణతో సహయోగి అవ్వటం అంటే తనువు, మనస్సు, ధనాన్ని కొంచెం ఉపయోగిస్తారు. 2. జ్ఞానం లేదా యోగం యొక్క ధారణ ద్వారా కొంచెం ప్రాప్తి చేసుకోవాలి అనే ఆధారంగా సహయోగి అవ్వటం. 3. ఒక బాబా తప్ప నాకు ఇంకెవ్వరు లేరు. ఒకే బాబా సర్వప్రాప్తులకి స్థానం ఒకటే. బాబా కార్యమే నా కార్యం అని అలా తమ బాబా, తమ ఇల్లు, తమ కార్యం, శ్రేష్ఠ ఈశ్వరీయ కార్యం అని భావించి సదాకాలికంగా అయ్యేవారు. తేడా వచ్చింది కదా!

శక్తిశాలి ఆత్మలలో కూడా మూడు రకాల స్థితులున్నాయి. 1. కేవలం జ్ఞానం ఆధారంగా తెలుసుకునేవారు అంటే నేను ఆత్మను, శక్తి స్వరూపాన్ని, సర్వశక్తివంతుడైన బాబా సంతానాన్ని అని తెలుసుకుని ఆ శక్తిశాలి స్థితిలో స్థితులవ్వటానికి ప్రయత్నిస్తారు. కానీ తెలుసుకున్న కారణంగా కేవలం జ్ఞానం యొక్క పాయింట్ స్మృతిలో ఉన్నప్పుడు ఆ శక్తిశాలి పాయింట్ కారణంగా కొంచెం సమయం శక్తిశాలిగా అవుతున్నారు. మరలా పాయింట్ మర్చిపోతున్నారు. శక్తిపోతుంది. కొద్దిగా మాయ ప్రభావం జ్ఞానాన్ని మరిపింపచేసి నిర్బలంగా తయారు చేసేస్తుంది. 2. జ్ఞానాన్ని చింతన చేస్తారు, వర్ణన కూడా చేస్తారు. ఇతరులకి శక్తిశాలి విషయాలు వినిపిస్తారు. ఆ సమయంలో సేవకి ఫలితం లభిస్తున్న కారణంగా స్వయాన్ని అంత సమయం శక్తిశాలిగా అనుభవం

Created by Universal Document Converter

చేసుకుంటున్నారు. కానీ చింతన చేసే సమయం వరకు వర్ణన చేసే సమయం వరకు ఉంటున్నారు. కానీ సదా అవ్వరు. మొదటి స్థితి చింతన స్థితి. రెండవది వర్ణన స్థితి. 3. సదా శక్తిశాలి ఆత్మలు కేవలం చింతన మరియు వర్ణన చేయరు. కానీ మాస్టర్ సర్వశక్తివాన్ స్వరూపంగా ఉంటారు. స్వరూపం అంటే వారి వృత్తి, దృష్టి, వాణి మరియు కర్మ అన్నీ శక్తిశాలిగా అయిపోతాయి. స్వరూపంగా అవ్వటం అంటే సమర్థంగా అవ్వటం. వారి ప్రతి అడుగు ప్రతీ కర్మ స్వతహాగానే శక్తిశాలిగా ఉంటుంది స్మృతి స్వరూపంగా ఉంటారు. అందువలన సదా శక్తిశాలి స్థితి ఉంటుంది. శక్తిశాలి ఆత్మ సదా స్వయాన్ని సర్వశక్తివంతుడైన బాబాతో కంబైండ్ స్వరూపంగా అనుభవం చేసుకుంటుంది. మరియు సదా శ్రీమతం అనే చేయి, చతుర్భుజ రూపంలో అనుభవం అవుతుంది. శక్తిశాలి ఆత్మ సదా దృఢత యొక్క తాళం చెవికి అధికారిగా ఉంటుంది. అందువలన సఫలత యొక్క ఖజానాకి యజమానిగా అనుభవం చేసుకుంటుంది. సదా సర్వప్రాప్తుల యొక్క ఊయలలో ఊగుతూంటారు. సదా మనస్సులో తమ శ్రేష్టభాగ్యం యొక్క పాటలు పాడుతూంటారు. సదా ఆత్మికనషాలో ఉంటారు. అందువలన పాత ప్రపంచం యొక్క ఆకర్షణతో సహజంగానే అతీతంగా ఉంటారు. శ్రమ చేయవలసిన పని లేదు. శక్తిశాలి ఆత్మ యొక్క ప్రతీ కర్మ, మాట, స్వతహాగా మరియు సహజంగా సేవ చేస్తుంది. స్వపరివర్తన లేదా విశ్వపరివర్తన శక్తిశాలిగా ఉంటుంది. అందువలన సఫలత లభిస్తుంది అనే అనుభవం సదా ఉంటుంది. ఏ కార్యంలో అయినా ఏమి చేయము? ఏమవుతుంది? అని సంకల్పమాత్రంగా కూడా ఉండదు. సఫలతామాల సదా జీవితంలో ఉంటుంది. నేను విజయీని. విజయీమాలలోని ఆత్మను. విజయం నా జన్మసిద్ధాధికారం అనే అచంచల నిశ్చయం స్వతహాగా మరియు సదా ఉంటుంది. అర్థమయ్యిందా? ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి "నేనెవరు?" అని. శక్తిశాలి ఆత్మలు తక్కువగా ఉన్నారు. ఇప్పుడేమి చేస్తారు? శక్తిశాలిగా అవ్వండి. సంగమయుగం యొక్క శ్రేష్ట సుఖాన్ని అనుభవం చేసుకోండి. అర్థమయ్యిందా? కేవలం తెలుసుకునేవారిగా కాదు. పొందేవారిగా అవ్వండి. మంచిది. మీ ఇంటికి వచ్చారా? లేక బాబా ఇంటికి వచ్చారా? చేరుకున్నారు కదా! అది చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. మీరు కూడా చాలా సంతోషిస్తున్నారు. ఈ సంతోషం సదా వెంట ఉండాలి. పిల్లల సంతోషంలో బాబాకు కూడా సంతోషం ఉంది. ఎక్కడెక్కడ నుండి సహించుకుని వచ్చారు. వేడి, చలి, ఆహారవ్యవహారాలు అన్నీ సహించుకుంటూ వచ్చారు. ఇసుక వర్షం కూడా కురిసింది. ఇవన్నీ పాత ప్రపంచంలో జరుగుతూనే ఉంటాయి. అయినా కానీ విశ్రాంతి లభిస్తుంది కదా! విశ్రాంతి తీసుకున్నారు కదా! మూడు అడుగులు కాకపోతే, రెండు అడుగులయినా స్థలం లభించింది కదా! అయినా కానీ మీ ఇల్లు లేక దాత యొక్క ఇల్లు బాగుంది అనిపిస్తుంది కదా! భక్తిమార్గంలోని యాత్రలకంటే మంచి స్థలం. ఛత్రఛాయలోకి వచ్చేసారు. ప్రేమ పాలనలోకి వచ్చేసారు. యజ్ఞం యొక్క శ్రేష్టభూమికి చేరుకోవటం, యజ్ఞ ప్రసాదానికి అధికారిగా అవ్వటం ఎంత గొప్ప విషయం? ఒక్కొక్క కణం అనేక రత్నాల విలువతో సమానం. ఇది అందరికి తెలుసు కదా! అక్కడయితే ప్రసాదం యొక్క ఒక్క కణం లభించటానికి దప్పికతో ఉంటారు. కానీ మీకు ఇక్కడ పొట్టనిండా బ్రహ్మాభోజనం లభిస్తుంది. అంటే ఎంత భాగ్యవంతులు? ఈ మార్గంలో బ్రహ్మాభోజనాన్ని తినాలి. అప్పుడు సదాకాలికంగా మనస్సు కూడా మహాన్‌గా అవుతుంది. సదా బాబా యొక్క స్నేహంలో ఉండే స్నేహీ ఆత్మలకు, ప్రతీ అడుగులో ఈశ్వరీయ కార్యం యొక్క సహయోగి ఆత్మలకు, సదా విజయానికి అధికారిగా అనుభవం చేసుకునే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.


Created by Universal Document Converter